Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 111 | Tuesday 01.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 111 | మంగళవారం 01. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## విచారణకు... రావాల్సిందే...



నెల్లూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. పొడలకూరు మండలంలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో సోమవారం విచారణకు కాకాణి డుమ్మా కొట్టారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. నేడు మంగళవారం విచారణకు రావాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే మాజీ మంత్రి అందుబాటులో లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. నేడు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని..

మిగతా 2 లో

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు... రద్దు చేయండి...

**ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ - ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన**

**సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన**

**పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు**

న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని

మిగతా 2 లో



## ఈ మాత్రం పాలనకు మీరేందుకు.. కేఏ పాల్‌కు అప్పగించినా... చేస్తారు కదా..!

**రేవంత్ రెడ్డి ఇజ్జత్ తీసిన బండి సంజయ్**



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ (హెచ్‌సీయూ) భూములను రక్షించేందుకు ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే.. వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా? ఇదేం పద్ధతి? భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? భూములమ్మి వేల కోట్లు

మిగతా 2 లో

## ప్రత్యేక విమానంలో ముంబైకి... కొడాలి నాని..



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యతో మాజీ మంత్రి బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను తీసుకుని కొద్దిసేపటి క్రితమే ప్రత్యేక విమానంలో ముంబైకు బయలుదేరి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించినట్లు చెబుతున్నప్పటికీ గుండె సంబంధిత వ్యాధితో పాటు ఇతర

మిగతా 2 లో

## పీ4 పేరుతో అందరినీ... ఫూల్ చేశారు

**రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి: అంబటి రాంబాబు**

**చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి**

**రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ**

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబా బు మరోసారి విమర్శలు గుప్పించా రు. సంపద సృష్టిస్తామని చంద్రబా బు చెప్పారని... ఈ తొమ్మి ది నెలల పాలనలో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాల కు కూడా పాతర వేశారని మండి పడ్డారు. పీ4 పేరు

మిగతా 2 లో



## విశాఖను అన్ని రంగాల్లో... అభివృద్ధి చేస్తాం

**: మంత్రి నారా లోకేష్**

విశాఖపట్నం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** విశాఖను హైదరాబాద్ కంటే గొప్పగా తీర్చిదిద్దుతామని మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో పర్యటిసస్తున్న మంత్రి ఆర్కే బీచ్ వద్ద వరుణ్ గ్రూప్ నిర్వహిస్తున్న వరుణ్ బే సౌండ్స్ హోటల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... వరుణ్ బే సాండ్స్ హోటల్ విశాఖకు ఐకానిక్ గా మారనుందన్నారు. విశాఖ పరిశ్రమలు, ఐటీ హబ్‌గా మార్చుతున్నామన్నారు. గడిచిన 10 నెలల్లో విశాఖకు చాలా ప్రాజెక్టులు తీసుకువచ్చామని.. రానున్న 5 సంవత్సరాల్లో విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు

మిగతా 2 లో



## తెలంగాణలో రాగల నాలుగు రోజులు... వర్షాలు..

**ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ హైదరాబాద్**

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు పలుచోట్ల పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపటి నుంచి వచ్చే నాలుగు రోజులు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని చెప్పింది. మంగళశారం నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మిగతా 2 లో



## తిరుపతిలో వైభవంగా కొనసాగుతున్న కోదండరామస్వామి... వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ

మిగతా 2 లో



# సంపాదకీయం

## హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం

ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూా రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది. మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయారాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్థలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూా ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్-డిసెంబర్-జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14-25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. సమాజానికి సేవ అన్నది ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రధాన అంశం. ఇటీవల కుంభమేళలోనూ వచ్చిన వారికి కంటి పరీక్షలు చేయించడం, పర్యవరణ పరిరక్షణ కోసం ఏక్ థైలా ? ఏక్ థాలి ప్రచారం చేసింది సంఘ్. ప్లాస్టిక్ ప్లేట్లు, పాలిథిన్ బ్యాగుల వాడకం తగ్గించడానికి ప్రయత్నించింది. ఇవే కాదు.. సౌత్ నార్త్ విషయాలపైనా సంఘ్ రియాక్ట్ అయింది. ఇది రాజకీయంగా ప్రేరేపితమైన విషయమన్నది. అలాగే మాతృభాష విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. మాతృ భాషను విద్యలోనే కాకుండా మన దైనందిన జీవితంలోని అన్ని అంశాలలో ఉపయోగించాలన్నది ఆర్ఎస్ఎస్ మాట. మాతృ భాషపై ఆర్ఎస్ఎస్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. బహుళ భాషలు నేర్చుకుంటే ఉపయోగమని, కెరీర్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ అని నేర్చుకుంటే తప్పులేదన్నది. సో సంఘ్ మ్యాటర్ ఖుల్లం ఖుల్లాగా ఉంది.

## విశాఖను అన్ని రంగాల్లో...

కల్పిస్తామన్నారు. విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా మార్చుతామని చెప్పారు. విశాఖను దేశంలోనే ఐదవ ఎకనామిక్ క్యాపిటల్‌గా మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని.. విశాఖను ఒక బ్రాండ్‌గా మార్చుతామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ఫలితాల్లో తనకు రాష్ట్రంలో అత్యధిక మెజార్టీల స్థానాల్లో మూడవ స్థానం వచ్చినందుకు కొంచెం బాధనిపించిందని.. కానీ మొదటి రెండు అత్యధిక మెజారిటీ స్థానాలు విశాఖకు వచ్చాయన్నారు. దీన్ని బట్టి విశాఖ ప్రజలు తమపై ఎంతో నమ్మకాన్ని పెట్టుకున్నారని అర్థమైందన్నారు. విశాఖ అభివృద్ధి చేసి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వరుణ్ గ్రూప్ నిర్మాణం చేపడుతున్న వరుణ్ బే సాండ్స్ హెూటల్ కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు... భారతదేశంలోనే ఒక ఐకానిక్ ప్లేస్‌గా మిగులుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ వైపు పరుగులు పెడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, పర్యాటకంగా, ఐటీ పరంగా అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారన్నారు. చంద్రబాబును విశాఖపట్నం ఎయిర్‌పోర్టులోకి నగరంలోకి రాకుండా అడ్డగించారన్నారు. విజయనగరం తీర్థాలు గుడికి వెళుతుంటే బుల్డోజర్లు, జేసీబీలు పెట్టి రాకుండా చేయాలని చేశారని మండిపడ్డారు. లులు గ్రూప్ కూడా త్వరలో విశాఖకు వస్తుందన్నారు. గడిచిన 10 నెలల్లోనే విశాఖకు టీసీఎస్, మెటల్ ప్లాంట్, హైడ్రోజన్ ప్లాంట్ వంటి సమస్యను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా తీసుకున్నామని చెప్పారు. ' మన ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు.. స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ చేయమంటున్నారు' అని అన్నారు. ఉత్తరాంధ్రలోనే ట్రిలియన్ డాలర్ ఎకానమీని తీసుకొస్తామని గర్వంగా చెప్తున్నామని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి థాంక్స్ చెప్పాలని... 9 నెంబర్లలో లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా ఉన్న విశాఖను పదోవ స్థానానికి దించారని విమర్శలు గుప్పించారు. ఎంపీ భరత్, విశాఖ శాసనసభ్యులు దృష్టి సారించి విశాఖను 5వ లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా నిలబెడతారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఐటీ డెస్టినేషన్‌గా మారుతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని... ఇప్పటికే రోడ్ మ్యాప్ కూడా పూర్తయిందని వెల్లడించారు. విశాఖ అన్ని విధాల అభివృద్ధి చెందడానికి అనువైన ప్రాంతమన్నారు. హెూటల్స్, కాన్సెర్ట్స్, క్రికెట్ మ్యాచ్లు జరిగే వైబ్రేంట్ సిటీ విశాఖపట్నం అని తెలిపారు. అమరావతి భవనాలు మూడేళ్లలో నిర్మాణం చేస్తామని.. ఇప్పుడు వరుణ్ గ్రూప్ నిర్మాణం చేపడుతున్న హెూటల్ రెండేళ్లలోనే పూర్తి చేస్తారని నమ్మకం ఉందన్నారు. 2027 మార్చి 31 లోపు వరుణ్ గ్రూప్ చేపడుతున్న వరుణ్ బే సాండ్స్ హెూటల్‌ను పూర్తి చేయాలన్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సంవత్సరంలోపు ప్రారంభం చేస్తామన్నారు. విజయవాడ ఎయిర్‌పోర్టు కన్నా ముందే... భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనిత, నాదెండ్ల మనోహర్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అశోక్ గజపతిరాజు పాల్గొన్నారు.

## ఈ మాత్రం పాలనకు మీరేందుకు..







సంపాదించి దండుకోవడమే మీ పనా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? అని నిలదీశారు. అంత మాత్రాన మీరెందుకు%ొ%కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా?"అంటూ మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూలో విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీఛార్జి చూసి బాధపడని వాళ్లు లేరని, ప్రతి ఒక్కరి కళ్లలో నీళ్లు తిరిగాయని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఏదో గొప్ప పనిచేశామని అనుకుంటున్నారని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేనట్లుందని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే%ొ% వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా? ఇదేం పద్దతి? భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? ఈనెల జీతాలివ్వాలంటే భూములు అమ్మాల్సిందేనా? భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? ఏబీవీపీ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే రూముల్లో దూరి కొడతారా? రాత్రివేళ ఇష్టమొచ్చినట్లు కొట్టి అరాచక పాలన చేస్తారా? అని మండిపడ్డారు. లాఠీఛార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని.. మొత్తం ఘటనపై విచారణ జరపాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది? వాళ్లంతా విద్య గురించి మాట్లాడేవాళ్లు కదా? కమ్యూనిస్టు భావజాలంతో కొట్లాడతామని చెప్పుకుంటారు కదా? మరి వాళ్ల నోళ్లెందుకు మూతపడ్డాయి అని బండి సంజయ్ ప్రశ్నించారు. వేల కోట్లకు భూములమ్మితే మీకు కూడా కమీషన్లు వస్తున్నాయని మౌనంగా ఉన్నారా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అసలు వర్శిటీ భూములు అమ్మాల్సిన కర్మ ఏంది? అమ్మడానికి మీరెవరు? అభివృద్ధి పేరుతో భూములను అమ్మి పాలించడానికి మీరెందుకు? అని ప్రశ్నించారు. కేఏ పాల్‌కు అప్పగించినా అదే పని చేస్తారు కదా అని అన్నారు. మరి అప్పులు తెచ్చి, భూములు అమ్మి, ప్రజల ఆస్తులను అమ్ముతామని ఎన్నికలకు ముందే ఎందుకు చెప్పలేదు అని ప్రశ్నించారు. చెబితే ఒక్క ఓటు కూడా పడకపోయేది కదా? అని వ్యాఖ్యానించారు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## పీ4 పేరుతో అందరినీ...

ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకేశ్ డబ్బులు వసూలు చేసి పవన్ కు ప్యాకేజ్ ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరపడిందని చెప్పారు.

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు...



రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. 2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## అజ్ఞాతంలో కాకాణి..

నెల్లూరు : మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి రెండు రోజులుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. ఈరోజు పోలీసులు ఆయన ఇంటికి వచ్చిన అక్రమ క్వారీ నిర్వహణ కేసులో నోటీసులు ఇవ్వాలని ప్రయత్నించారు. ఆయన వస్తారని వేచి చూసినా రాలేదు, ఫోన్లో సంప్రదించాలని చూసినా ఫలితం లేదు. చివరకు ఆయన ఇంటి గేటుకి పోలీసులు నోటీసులు అంటించి వెళ్లారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో రుస్తుం మైన్స్ ఉంది. అందులోనుంచి క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తరలించారనేది కేసు. అంతే కాదు, ఇక్కడ అనధికారికంగా పేలుడు పదార్థాలను వినియోగించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ అభియోగాల కింద పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఇందులో మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి ఏ-4గా ఉన్నారు. కొంతమందిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో కాకాణి అరెస్ట్ కూడా తప్పదని అనుకున్నారంతా. ఈరోజు కాకాణి ఇంటికి పోలీసులు వెళ్లగా ఆయన అక్కడ లేరు. దీంతో ఇంటి గేటుకి పోలీసులు నోటీసులు అంటించారు. అరెస్ట్ భయంతో కాకాణి రెండు రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్ట్ లకు తాను భయపడేది లేదంటూ గతంలో గంభీరంగా మాట్లాడేవారు. పోలీసులు అరెస్ట్ చేసినా బెయిల్ వస్తుందనేది ఆయన ధీమా. అయితే పోలీసులు తెలివిగా వరుస సెలవల నేపథ్యంలో ఆయన్ను అరెస్ట్ చేస్తారనే అనుమానం వచ్చింది. అందుకే సెలవలకు ముందే ఆయన నెల్లూరు నుంచి జంప్ అయ్యారు. ఆయన ఎక్కడ ఉన్నారో కూడా పార్టీ నేతలకు తెలియదంటున్నారు. క్వారీ అక్రమ రవాణా కేసులో విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చేందుకు కాకాణి ఇంటికి వెళ్లారు పొదలకూరు ఎస్సై హనీఫ్. ఆయన లేకపోవడంతో రెండు గంటల సేపు అక్కడే ఉన్నారు. చివరకు గేటుకి నోటీసులు అంటించి వచ్చారు. ఈనెల 31, సోమవారం ఉదయం 11 గంటలకల్లా కాకాణిని నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. గతంలో కూడా కాకాణిపై పలు కేసులు ఉన్నాయి. మాజీ మంత్రి సోమిరెడ్డి ఆస్తుల గురించి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారనే కేసుంది. ఆ తర్వాత నెల్లూరు జిల్లా కోర్టులో సాక్ష్యాల దొంగతనంలో కూడా ఆయన హస్తం ఉందని ఆరోపణలు వినిపించాయి. తాజాగా అక్రమంగా క్వార్ట్జ్ తరలించారనే కేసు నమోదైంది. ఈ కేసునుంచి కాకాణి తప్పించునే అవకాశం కనిపించడంలేదు. దీంతో ఆయన పరారీలో ఉన్నారని తెలుస్తోంది. సర్వేపల్లిలో వరుస విజయాలు సాధించిన కాకాణి గత ఎన్నికల్లో మాజీ మంత్రి సోమిరెడ్డి చేతిలో ఓడిపోయారు. అప్పట్నుంచి ఆయన దూకుడు కాస్త తగ్గింది. అయితే నెల్లూరు జిల్లా నుంచి ఒక్క వైసీపీ నేత కూడా గెలవకపోవడంతో జగన్ కి ఆయనే దిక్కయ్యారు. దీంతో ఎన్నికల తర్వాత కాకాణికి మళ్లీ జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టారు. జగన్ నమ్మకాన్ని నిలబెడుతూ ఇటీవల కాకాణి నిరసన కార్యక్రమాలతో హడావిడి మొదలు పెట్టారు. ఈలోపు ఆయనపై కేసు నమోదు కావడం విశేషం.

## ప్రత్యేక విమానంలో ముంబైకి...

డిజీస్‌లు కూడా ఆయనకు సోనినట్లు సమాచారం. కాగా.. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో అడ్మిట్ అయ్యారు మాజీ మంత్రి. అయితే ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ పూడుకుపోయినట్లు తెలుస్తోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలీకృతం కాకపోవడంతో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు. ఇటీవల వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన సమయంలో విజయవాడ జిల్లా జైలు దగ్గరకు కొడాలి నాని వచ్చారు. ఆరోజు చాలా యాక్టివ్‌గా ఉన్న నాని.. ఆ తరువాత జీర్ణకోస సంబంధిత వ్యాధి ఉందంటూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. అయితే కొడాలి నానిని పూర్తిగా పరీక్షించిన వైద్యులు.. ఆయన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీ చేయాలని భావించారు వైద్యులు. అయితే సర్జరీ క్రిటికల్‌గా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ముంబైకు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయనను ప్రత్యేక ఎయిర్ అంబులెన్స్‌లో కాసేపటి క్రితమే ముంబైకు తరలించారు. ముంబైలో ఎలాంటి చికిత్స అందజేస్తారనే దానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తిరుపతిలో వైభవంగా కొనసాగుతున్న ...

సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీనులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు.

**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

## విచారణకు...



లేకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరించారు. కాగా.. కాకాణి కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. అక్రమమైనింగ్ కేసును పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. రెండు రోజుల క్రితం కాకాణిని అరెస్ట్ చేస్తారని ప్రచారం జరిగింది. తనను ఏమీ చేయాలేరు.. అక్రమ కేసులు బనాయించినా జైలుకు వెళ్లేందుకు సిద్ధమన్న కాకాణి.. ఆ తరువాత కనిపించకుండా పోయారు. ఈ కేసులో కాకాణితో పాటు ఐదుగురు నిందితులు కూడా పరారీలో ఉన్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చేందుకు కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే అక్కడ ఎవరూ లేకపోవడంతో గేట్లకు నోటీసులు అతికించారు. ఆ తరువాత కొద్దిసేపటికే తాను ఎక్కడికీ పారిపోలేదంటూ కాకాణి ఓ పోస్టు పెట్టారు. హైదరాబాద్‌లోని తన నివాసంలోనే ఉన్నానని.. కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ఫోటోలు పోస్టు చేశారు. వెంటనే పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లాగా.. సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. అక్కడ కూడా కాకాణి లేరని పోలీసులు గుర్తించారు. దీంతో ఆయన సమీప బంధువుకు నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో రేపు ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయంలో కాకాణి హాజరుకావాల్సి ఉంది. అయితే పోలీసుల విచారణకు కాకాణి హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణలో రాగల నాలుగు రోజులు...



జిల్లాల్లో అక్కడకు ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని.. వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్గొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు పడే ఛాన్స్ ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

## మైనంపాటి వీరభద్రయ్య .....
## పదవి విరమణ కార్యక్రమం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: శ్రీకాళహస్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు జబేదారిగా పనిచేస్తున్న మైనంపాటి వీర భద్రయ్య పదవి విరమణ సందర్భంగా దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి జబేదారు వీరభద్రయ్య దంపతులను శేష వస్త్రంతో సత్కరించి జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలను చిత్రపటా న్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం డిప్యూటీ ఈవో ఎస్.ఆర్ కృష్ణారెడ్డి, వేద పండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంతబైలు లో .....
## తాగునీటి సమస్య పరిష్కారం



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: వెదురుకుప్పం మండలం సంతబైలు గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను ఎంపీపీ బండి నాగ హేమ సుందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బట్టే రమణ సుబ్రహ్మణ్యం ల (మండల నిధులు )సహకారంతో స్థానిక సర్పంచ్ రాజేశ్వరి పెద్దిరెడ్డి ల ఆధ్వర్యంలో బోరు వేసి ప్రజలకు తాగినీటి సమస్యను పరిష్కరించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఎంతోకాలంగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: అన్నమయ్య పీలేరు పట్టణం మదన పల్లి రోడ్డు వద్ద ఉన్న ఈద్గా లో రంజాన్ పురస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎస్సై మల్లికార్జున దాతృత్వం



వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: మత సామరస్యానికి ప్రతీకగా ఎస్సై మల్లి కార్జున సేవా దృక్పథం.ఉగాది పండుగ రోజున .రంజాన్ పండుగ ను ముస్లిం నిరుపేద కుటుంబాలకు వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున నిత్యావసర సరుకులు పంపిణీ పంపిణీ చేశారు.ఆయన దాతృత్వ గుణానికి నిరుపేద కుటుంబాల ముస్లిం మహిళలు సలాం చేసిన వైనం.వృత్తిలో ఈ యువ ఎస్సై ఎంత కఠినంగా ఉంటాడో . పేద ప్రజలపట్ల అంత సునీత మనస్తత్వం ఉండడం గమనార్హం.రంజాన్ మాసం ప్రారంభమైనప్పుడు ఆయన దృష్టికి వరద య్యపాలెం మండలంలో దారిద్రరేఖకు దిగువ నున్న కుటుంబాలు ఉండడం గమనించి. వారు కూడా వారి పండుగను సంతోషంగా జరుపుకోవాలనే దాతృత్వ హృదయంతో ఉగాది పండుగ రోజు ముస్లింలు కూడా రేపు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని వారికి పండగ భారం కాకూడదని తన వంతు తాన సహకారం అందించడం సాయం చేయడం.ప్రచారాన్ని కూడా సున్నితంగా తిరస్కరిస్తున్నాడంటే ఈ యువ అధికారి. సేవాభావానికి సలాం.ఈయన గతంలో పనిచేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బి .కొత్తకోట ఇతర ప్రాంతాలలో కూడా రంజాన్ పండుగకి సంక్రాంతి, ఉగాది పండుగల సందర్భముగా ఆయన చేసిన సేవా కార్యక్రమాలు అక్కడి స్థానికులు ఇప్పటికీ ఆయనను గుర్తు పెట్టుకోవడం కోసమెరుపు...

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో ....
## ప్రత్యేక పూజలు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 31: కుప్పం పట్టణం పాతపేటలో నెలకొని ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ఐదవ రోజు మండల పూజలలో భాగంగా అభిషేకము, ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.భక్తాదులు అమ్మవారిని దర్శించుకున అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం విజయ వంతంగా జరిగాయి. అని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు

## భక్తిశ్రద్ధలతో ముస్లీంల ప్రార్ధనలు



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: శ్రీకాళహస్తిలో రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు. పెద్దమసీదు, చిన్నమసీదు, కుమారస్వామి తిప్పవీధి తదితర ప్రాంతాల్లోని మసీదులు, ఈదులగుంట ఈద్గా, అయ్యలనాయుడు చెరువులోని ఈద్గాతోపాటు పలు పవిత్ర ప్రదేశాల్లో ముస్లీం సోదరుల ప్రార్ధనలు జరిగాయి. ఆయా ప్రార్ధనల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించి అందులోని విషయాలను వెల్లడించారు. అనంతరం ముస్లీం సోదరులు, సోదరీమణులు ఒకరినొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. నియోజవకర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రత్యేక సమావేశం ఉండడంతో ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయారు. అందుకు పరిస్థితిని అర్ధం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చరవాణీ ద్వారా ఎమ్మెల్యే తన సందేశాన్ని వినిపించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్ధనలతో రంజాన్ మాసం ముగిసిందన్నారు. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయాగుణం ముస్లీం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపంగా పేర్కొన్నారు. రంజాన్ మాసం ఖురాన్ అవతరణకు చిహ్నంగా భావిస్తారని చెప్పారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ మన సమాజంలో ఆశ, సామరస్యం, కరుణ స్ఫూర్తిని పెంపొందించి విజయం కలగాలన్నారు. ప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన అల్లా కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని అకాంక్షించారు.

# బిజెపి పార్టీ కమిటీ నియామకం నాయకుల సమావేశం




వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెంలో సోమవారం బిజెపి పార్టీ మండల కమిటీ నియామక సమావేశం మండల అధ్యక్షులు (కే ఢిల్లీ ప్రకాష్) దిలీప్ రాయల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఆర్వో, భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి సిద్దలయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దిలీప్ రాయల్, భాస్కర్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆదేశాలతో అసెంబ్లీ కన్వీనర్ ముని సుబ్రమణ్యం సూచనల మేరకు నూతన కమిటీ సభ్యులను మండల ఉపాధ్యక్షులుగా బి జయశంకర్, బిగువ నాగేశ్వరరావు, కే నందిని, గుత్తి భాగ్యలక్ష్మి, ఏ సుబ్రహ్మణ్యం, దారా రవీంద్ర, ప్రధాన కార్యదర్శి, వేలూరు సూర్యనారాయణ, కార్యదర్శులు, మోహన్ శెట్టి, వి ఇళయరాజా, ఏ హరిబాబు, తుపాకుల ఎల్లయ్య, యువ మోర్చా , మండల అధ్యక్షులు, పోలూరు భాస్కర్,ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం శాఖ మంత్రి అమిత్ షా సారధ్యంలో దేశం అభివృద్ధి పధంలో ముందుకు పోతుందన్నారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ లో బిజెపి పుంజుకుంటుందన్నారు. ఏపీకి కేంద్రం అన్నివిధాలా సాయం అందిస్తోందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కేపీ గురుదేవ్, బాబు రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా, నెంబర్, వాసు రెడ్డి నాయకులు ఆర్ మురళి, సల్ల రవి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాడు గోపాలన్న.. నేడు సుధీరన్న.....

# అభివృద్ధి ప్రధాతలుగా ముస్లీం సోదరుల కితాబు

## నేడు రూ.50లక్షలతో ఈద్గా అభివృద్ధి పనులు






శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: శ్రీకాళహస్తిలో బొజ్జల కుటుంబం చేసిన అభివృద్ధి కంటికి కనిపిస్తోందని పలువురు ముస్లీం సోదరులు కొనియాడారు. నాడు ఈదులగుంట, అయ్యలనాయుడు చెరువులో ఈద్గాలకు స్థలాలను కేటాయించి స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముస్లీంల సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. తర్వాత ఆయన తనయుడు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆ వారసత్వాన్ని స్వీకరించి ముస్లీంల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్నరని చెప్పారు. గోపాలన్న తర్వాత ముస్లీంల సంక్షేమం ప్రకటనలకే పరిమితమైందే కానీ కంటికి కనిపించ లేదన్నారు. ఇప్పుడు సుధీరన్న రాకతో మళ్లీ పరుగులు పెడుతోందన్నారు. అసెంబ్లీ వేదికగా ముస్లీంల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై స్వరం వినిపించి అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. మాటలతోనే కాక చేతలలో కూడా చూపించిన ఏకైక వ్యక్తిగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నిలిచారని అభినందన జల్లు కురిపించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈదులగుంట ఈద్గాను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా నూతన నమాజ్ వాల్ ను సాంప్రదాయ ప్రకారం అకర్షనీయంగా నిర్మించారని తెలిపారు. దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఈద్గా అవరణలోని షాదీమహాల్ కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు ఈద్గా అభివృద్ధి పనులను రూ.50లక్షలు వెచ్చించి చేయించారని తెలిపారు. చేయాల్సిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయని ఇఫ్తార్ విందు సందర్భంగా ఎమ్మెల్యే చెప్పడంతో ముస్లీంల సంక్షేమానికి శ్రీకాళహస్తిలో మంచి రోజులు వచ్చాయని అనిపించిందన్నారు. నాడు గోపాలన్న నేడు సుధీరన్నలు ముస్లీంలకు అభివృద్ధి ప్రధాతలుగా నిలుస్తున్నారని కొనియాడారు.

# భువనమ్మ కష్టానికి ఫలితంగా స్కోచ్ అవార్డు...

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అమ్మగారికి స్కోచ్ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అమ్మ కష్టానికి ఫలితంగా స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యూట్రిఫుల్ యాప్ ద్వారా ప్రజలు డైట్, ఆరోగ్యం పట్ల సూచనలు సలహాలు అందించడంతో శనివారం ఢిల్లీలో నిర్వహించిన స్కోచ్ అవార్డు కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తో పాటు నారా భువనమ్మకు ఈ అవార్డు వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భువనమ్మ కు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు అందు కోవాల ని ఆ కలియుగ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా.....
## మాంగాటి తిరుమల



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: ఏపీయూడబ్ల్యూజే గంగాధర నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా మాంగాటి తిరుమల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఎస్ఆర్ పురం మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది... గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా తిరుమల.. ఉపాధ్యక్షుడిగా ఎంజీఆర్ ఉపాధ్యక్షుడిగా




రఘునాథరెడ్డి ప్రధాన కార్యదర్శిగా రోహిత్ సంయుక్త కార్యదర్శిగా రాజయ్య సంయుక్త కార్యదర్శిగా విజయ్ కుమార్ ట్రెజరర్ గా నరేష్ ఈసీ మెంబర్గా రాజేంద్ర చంద్రబాబు నాయుడు మహేంద్ర కాజా వినోద్ కుమార్ తేజ సతీష్ విజయ్ కుమార్ నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ యుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గా నెంబర్ జయప్రకాష్ జిల్లా నాయకులు మహేష్ బాబు జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న తిరుపతి ....
## గంగమాంబ జాతర కార్యక్రమం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 31: కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతర కార్యక్రమ పత్రిక పూజ.జాతర చాటింపు తేదులు - 2025 14-04-2025-సోమ వారం,1? 6గం ఎం06.05-2025 - మంగళ వారం వినాయక స్వామి ఉత్సవం -14.05. 2025- బుధవారం ముత్తుమారెమ్మ ఉత్సవం - 15.05. ROR 5 - గురువారం శేష వాహనం,అన్నదానం,సింహ వాహనం, అశ్వ వాహనం,అగ్నిగుండం,శిరస్సు ఊరేగింపు16.05.2025 - శుక్రవారం,

-17.05.2025 - శనివారం

18.05.2025 - ఆదివారం

-19.05 - 2025 - సోమవారం

20.05. 2025 - మంగళవారం

విశ్వరూప దర్శనం - 21.05. 2025 - బుధవారం హుండి లెక్కింపు

-22-05-2025గురువారం

మరుపూజ25.05.2025 - ఆదివారం?

## ఒక్క శాతం మంది వద్ద...
## 1 మిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ : భారతదేశంలో సగం మంది ప్రజల వద్ద రూ.3.5 లక్షలు కూడా లేవు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకపోతే వారు ఉండలేరని చెన్నైకి చెందిన ఫైనాన్షియల్ ప్లానర్ డి ముత్తుకృష్ణన్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వైపు చూస్తున్న సమయంలో ప్రపంచంలో ఈ సమస్య తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముత్తుకృష్ణన్ వరుస పోస్టలలో కఠినమైన వాస్తవాలను బహిర్గతం చేశాడు. సంపద కొందరి వద్దే ఉండటం, సాంకేతిక, ఆర్థిక పలు ఇతర కారణాలతో భవిష్యత్తు మరింత దారుణంగా ఉండబోతోందని తన పోస్టులలో రాసుకొచ్చారు. ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలలో కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు. ధనిక దేశాలు ఉన్నప్పటికీ చాలా తక్కువ మంది ధనవంతులు ఉన్నారు. ప్రపంచంలో వయోజనుల జనాభాలో కేవలం 1 శాతం మంది మాత్రమే వి1 మిలియన్ (8.6 కోట్లు రూపాయలు) కంటే ఎక్కువ నగదు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రపంచ జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే జీతం అంతగా ఆధారపడి ఉండటం లేదు. మిగతా 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకున్నా వాళ్లు ఆ నెల గడపలేరని పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. టెక్నాలజీతో భవిష్యత్తులో సమస్యలు తప్పవని, ఏఐ, ఆటోమేషన్, రోబోల వినియోగంతో ప్రపంచం ముందు మరిన్ని సవాళు ఉత్పన్నం అవుతాయని ముత్తుకృష్ణన్ అభిప్రాయపడ్డారు.స్విట్జర్లాండ్ విషయానికొస్తే అక్కడ కేవలం ఒక శాతం మంది వద్దే దేశ సంపదలో 43 శాతం వాటా కలిగి ఉన్నారు. టాప్ 7 శాతం మంది వద్ద దేశ సంపదలో 70 శాతానికి మించి కలిగి ఉన్నారు. అసమానత అనేది ప్రతిచోటా ఉంటుంది. అయితే సగటు సంపద పరంగా చూస్తే ప్రపంచంలోనే అత్యంత ధనిక దేశంగా స్విట్జర్లాండ్ ఉంది. ఆ దేశంలో ప్రతి వయోజనుడు? పేరిట సగటున వి685,000 (సుమారు ?6 కోట్లు) ఆస్తి కలిగి ఉన్నారని ముత్తుకృష్ణన్ వెల్లడించారు.సగటు సంపద విషయానికొస్తే స్విట్జర్లాండ్ లో సగం మంది వద్ద వి167,000 (?1.4 కోట్లు) కంటే తక్కువ నగదు ఉంది. ప్రపంచంలో అందరు వ్యక్తుల సగటు సంపద వి8,654 డాలర్లు కాగా, ప్రపంచంలోని సగం మంది వద్ద 7.5 లక్షల కంటే తక్కువ నగదు కలిగి ఉన్నారు. భారత్‌లో సగటు సంపద దాదాపు వి4,000 డాలర్లు కాగా సగం మంది ప్రజలు వద్ద 3.5 లక్షల కంటే తక్కువ మొత్తాన్ని కలిగి ఉన్నారు.




# నా డ్రీమ్ డైరెక్టర్ ఆయనే..

భారతీయ సినిమాలో డ్రీమ్ డైరెక్టర్లనగానే ప్రముఖంగా వినిపించే పేర్లు.. మణిరత్నం, రాజమౌళి, సంజయ్‌లీలా భన్సాలీ, శంకర్. ఈ నలుగురి సినిమాల్లో నటించాలని హీరోహీరోయిన్లు పలవరిస్తుంటారు. ఇటీవల కమల్ ముద్దుల తనయ శ్రుతీహాసన్ కూడా తన కలల దర్శకుడి పేరు వెల్లడించారు. అయితే.. పైన పేర్కొన్న లిస్ట్‌లో ఆ దర్శకుడు లేడు. ఇంతకీ ఆ డైరెక్టర్ ఎవరనుకుంటున్నారు? అతనే లోకేష్ కనకరాజ్. ఖైదీ, విక్రమ్, లియో సినిమాలతో బాక్సాఫీస్ దుమ్ము దులిపిన లోకేష్ కనకరాజ్ తన డ్రీమ్ డైరెక్టర్ అని శ్రుతీ హాసన్ చెప్పారు. ఆయన దర్శకత్వంలో నటించాలనేది తన కల అని. ఆ కల 'కూలీ' సినిమాతో నెరవేరినందుకు సంతోషంగా ఉందని శ్రుతీహాసన్ ఆనందం వ్యక్తం చేశారు. ' 'విక్రమ్' సినిమా చూసినప్పుడు నేను పొందిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. అప్పాని నేను ఎలా చూడాలనుకున్నానో.. ఆ సినిమాలో అలా కనిపించారు. అప్పాను హ్యాండిల్ చేయడం ఇప్పటి దర్శకులకు కష్టమైపోతున్నదని బాధ పడేదాన్ని. 'విక్రమ్'తో ఆ బాధ తీరిపోయింది. రాబోతున్న 'కూలీ'లో రజనీ అంకుల్ కొత్త అవతారాన్ని చూస్తారు. ఇందులో నా పాత్ర గురించి నేను మాట్లాడను.. అది సస్పెన్స్..' అంటూ చెప్పుకొచ్చింది శ్రుతి హాసన్. నిజానికి 'కూలీ' కంటే ముందు లోకేష్ దర్శకత్వంలో ఓ రొమాంటిక్ యాడ్ షూట్‌లో నటించారు శ్రుతిహాసన్. ఆ యాడ్ షూట్ తర్వాత వారిద్దరూ రిలేషన్‌లో ఉన్నట్టు వార్తలు కూడా వచ్చాయి.


# ఛీ..ఛీ.. నేను బర్రెలని కడగడం ఏంటి..
# ఆ కారణంగా రంగస్థలం నుండి తప్పుకున్న హీరోయిన్..!






రామ్ చరణ్ కెరీర్ లో బిగెస్ట్ హిట్ గా నిలిచిన సినిమాలలో రంగస్థలం చిత్రం ఒకటి. ఈ సినిమాలో రామ్ చరణ్ నట విశ్వరూపం చూపించాడు. ఈ సినిమాకి ముందు వరకు రామ్ చరణ్ నటనపై అనేక విమర్శలు వచ్చాయి. రంగస్థలంతో అందరి నోళ్లు మూయించాడు. 1980వ దశకంలో ఒక ఊరిలో జరిగే కథను ఆధారంగా తీసుకొని సుకుమార్ రూపొందించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ చెవిటి వాడిగా చిట్టిబాబు పాత్ర పోషించి అదరగొట్టాడు. ఇక రామలక్ష్మీ పాత్రలో సమంత ఒదిగిపోయింది. చరణ్ అన్నగా కుమార్ బాబు పాత్రలో ఆది పినిశెట్టి, ఊరి పెద్దలైన ఫణీంద్ర భూపతి పాత్రలో జగపతి బాబు నటించి మెప్పించారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకి ప్రాణం పోసింది. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌గా సమంత కన్నా ముందు అనుపమ పరమేశ్వరన్ అనుకున్నారట. ఆడిషన్‌కి కూడా పిలిపించారట. కాని ఆమె డైలాగులు చెప్పకుండా తన తల్లి వైపు చూస్తుండిపోయిందట. అంతేకాదు సినిమాలో బర్రెలు కడగాలి, వాటిని తోమాలి అని చెప్పడంతో ఆ సీన్ చేయనని అనుపమ తెగేసి చెప్పిందట. దీంతో సమంత ఈ సినిమాలోకి వచ్చింది. ఇక నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత.. సామ్ ఈ సినిమాలో నటించింది. అసలు రామలక్ష్మీగా సమంతను తప్ప వేరొకరిని కలలో కూడా ఊహించుకోలేము అన్న రేంజ్‌లో చిత్రంలో అదరగొట్టింది. ఇంత మంచి ఆఫర్‌ను వదలుకోవడంతో అనుపమ పరమేశ్వరన్ ఇప్పటికీ బాధపడుతుందట. ఈ సినిమా కనుక చేసి ఉంటే అనుపమ పరమేశ్వరన్ రేంజ్ మరోలో ఉండి ఉండేది. ఇక 2018లో రిలీజైప రంగస్థలం సినిమా కొల్లగొట్టిన రికార్డులు అన్నీ ఇన్నీ కావు. నాన్ బాహుబలి ఇండస్ట్రీ హిట్టుగా రికార్డుల మోత మోగించింది ఈ చిత్రం. ఇందులో రామ్ చరణ్ నటనకు యాంటీ ఫ్యాన్స్ సైతం..ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు రామ్ చరణ్

# ఫస్ట్ సినిమాకే రూ.700 కోట్ల బడ్జెట్.. మెగాఫోన్ పడుతున్న హృతిక్ రోషన్



బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకోచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

# తన తల్లికి అంత్యక్రియలు చేయడానికి ధన్‌రాజ్ దగ్గర డబ్బు లేకపోతే నా బంగారం ఇచ్చాను








బుల్లితెర, వెండితెర ప్రేక్షకులకి పరిచయం అక్కర్లేని పేరు ధనరాజ్. ఇప్పుడంటే జబర్దస్త్ షోలో ఇంత మంది కమెడీయన్స్ కనిపిస్తున్నారు కాని అప్పుడు లిమిటెడ్‌గా ఉండేవారు. వారిలో ధన్‌రాజ్ ఒకరు. ధనాధన్ ధన్‌రాజ్‌గా బుల్లితెరపై మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్న ధన్‌రాజ్ ఆ తర్వాత వెండితెరపై కూడా అలరించాడు. ఇప్పుడు లైఫ్‌లో బాగానే సెటిలయ్యాయి. అయితే ఒకప్పుడు ధన్ రాజ్ చాలా కష్టాలు అనుభవించాడు. ఎన్నో కష్టాలని, బాధలని ఫేస్ చేస్తూ ఈ స్థాయికి చేరుకున్న ధన్ రాజ్ గురించి ఆయన భార్య శిరీష ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ధనరాజ్‌ది విజయవాడ.నాది ఖమ్మం.అయితే ధనరాజ్ ఫిలిం నగర్ లో ఒక డ్యాన్స్ స్టూడియో పెట్టినప్పుడు టీచర్ కోసం వెతుకుతున్నారు. నేను క్లాసికల్ డ్యాన్సర్ కాగా, అలా నన్ను కలిశాడు ధన్‌రాజ్.అదృష్టమో, దురదృష్టమో తెలీదు కానీ నేను పరిచయమైన రోజే అతడి అమ్మ క్యాన్సర్ తో చనిపోయింది. అయితే ఆ సమయంలో తల్లి అంత్యక్రియలు చేయడానికి కూడా ధన్‌రాజ్ దగ్గర డబ్బులు లేకపోతే నా బంగారం ఇచ్చేశాను. నవంబర్‌లో ఆయన తల్లి మరణించగా, మార్చిలో మా వివాహం జరిగింది. రేపు మన పెళ్లి అనగానే సరేనని తలూపడంతో 15 ఏళ్లకే ఇంట్లో వాళ్లని కాదని ఆయనని వివాహం చేసుకున్నాను. నిర్మాతగా ధన్‌రాజ్ ధనలక్ష్మి తలుపు తడితే అనే సినిమా చేశాడు. ఈ సినిమా సినిమా పోతే జీరో నుంచి మొదలు పెట్టాల్సిందే అని హెచ్చరించాను. అయిన తీసాడు. నేను అనుకున్నట్లుగానే జీరో నుంచి మళ్లీ స్టార్ట్ చేశాం.ఇక మా గురించి సోషల్ మీడియాలో ఏవేవో ప్రచారాలు చేస్తారు. రోడ్డున పడ్డామని, ఇల్లు అమ్ముకున్నామని ప్రచారం చేశారు. ఈ మధ్య విడాకులు తీసుకుంటున్నారని ప్రచారం చేశారు. మా మధ్య చిన్న చితకా గొడవలు రావడం వలన వారం పది రోజులపాటు మాట్లాడుకోకుండా ఉంటామేమో తప్ప విడాకులు తీసుకునేంత సీన్ లేదు. మేము చాలా సంతోషంగా ఉన్నాము. సుడిగాలి సుధీర్ ఎక్కువగా మా ఇంటికి వస్తాడు. అతను పెళ్లి చేసుకోను అని అంటున్నాడు అని తెలిపింది శిరీష.

# వెంకటేశ్‌తో సినిమా చేయబోతున్న హరీశ్ శంకర్.?

ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి. చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టార్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.



OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036